# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## పలమనేరు, వి.కోట మండలాలకు హంద్రీ నీవా జలాలు



పలమనేరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:
పలమనేరు, వి .కోట నాగిరెడ్డిపల్లె, చిన్నశ్యామ చెరువులకు హంద్రీనీవా జలాలు వచ్చిచేరుతున్నాయి. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీఎత్తున నీరు రావడంతో చెరువులు నిండి మొరవలు పోతున్నాయి. ఎగువ ప్రాంతాల నుండి నీరు రావడంతో ఈ ప్రాంతాల్లో హంద్రీ నీవా కాలువ కూడా నిండి పక్కన పంట పొలాలతో పాటు అటవీ ప్రాంతంలోకి నీరు వృధాగా వెళుతోంది. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు హంద్రీనీవా కాలువ నుండి వృధాగా వెళ్ళే నీటిని అక్కడి నుండి నాగిరెడ్డిపల్లె, చిన్నశ్యామ చెరువులకు తరలిస్తున్నారు. దీంతో చుట్టుపక్కల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సూళ్లూరుపేటలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ర్యాలీ

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



సెప్టెంబర్ 18 నుంచి అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురవీధుల్లో చెత్త వేయరా దని, ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలంటూ స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అంగీకార్ 2025 హౌసింగ్ లబ్ధిదారులకు, ప్రజలకు ఈ పథకం ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేశవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

### దేవుని బ్రహ్మోత్సవాలకు
## ఏడుకొండలు ముస్తాబు!



ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల:
శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏడుకొండలుసిద్ధమవుతోంది. ఇప్పటికే తిరుమలలో ఆలయం పరిసరాలు ,మాఢవీధులు రంగు రంగుల రంగవల్లులు, దేవతామూర్తుల విద్యుద్దీపాల కటౌట్లు, పుష్పాలంకరణలు,గ్యాలరీల్లో అదనపు సౌకర్యాలు,అదనపు తాగునీటికొళాయిలు, మరుగుదొడ్ల సౌకర్యం పనులు పూర్తయ్యాయి. ఆలయం ముందు తూర్పుమాఢవీధి పూర్తిగా గ్యాలరీలతో ఇనుపకంచెలతో నింపేశారు. 24వతేదీ నుండి తొమ్మిదిరోజులపాటు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు,రాత్రి వాహనసేవ 7గంటలకు మొదలవుతాయి. 28వతేదీ ఆదివారం రాత్రికి గరుడవాహనసేవమాత్రం సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుంది. 23వతేదీ మంగళవారం సాయంత్రం అంకురార్పణం, 24న బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారమవుతాయి. ఇప్పటికే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ,భద్రతకు సంబంధించి టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, టిటిడి సిఇ సత్యనారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, సివిఎస్ఓ మురళీకృష్ణ పలు దఫాలుగా సమావేశమై సిద్ధమయ్యారు.

### అమావాస్య పూజల కోసం
## పోటెత్తిన భక్త జనం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త
'దేశ నలుమూలల నుంచి శివభక్తులు స్వామి అమ్మవార్ల పూజల కోసం ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకోసం అమావాస్య రోజులు పూజలు జరుపుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో భక్తులు శనివారం తండోపతండాలుగా కదలి వచ్చారు.ఆదివారం ఆమావాస్య రావటంతో శనివారమే భక్తులు కదలి వచ్చారు. ఆలయంలో ఎటు చూసినా శివనామస్మరణతోపునీతమైంది. అన్ని రాహుకేతుదోష నివారణ పూజల కోసం బారులు తీరారు.ఓ వైపు వేసవిని మరిపిస్తూ ఎండలు దడపుట్టిస్తుండగా, అమావాస్య సందర్భంగా తరలి వచ్చిన జనంతో ఆలయం కిట కిట లాడింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. వారంలో ఐదు రోజుల పాటు ఇక్కడి ప్రైవేటు లాడ్జిల గదులను 'బ్రోకర్లు నింపుతారు.' అయితే శని,ఆది వారాల్లో బ్రోకర్లకు కూడా యజమానులు అవకాశం ఇవ్వటం లేదు. వారే గదులను బ్లాక్ చేసి వ్యాపారం చేస్తున్నారు. సింగిల్ గది కూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.అయినా పోలీసులు పట్టించుకోరు.కారణం వారికి గదుల కేటాయింపు,మామూళ్ళను అందజేస్తారు కాబట్టి ఏవీ అడ్డం ఉండవు.

**సామన్య భక్తుల తిప్పలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు.వాటిల్లో కొందరు అధికారులు,మీడియా వారు కొందరు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం ఉదయం భక్తులు పోలో మని వచ్చారు. రాత్రి 8గంటల తరువాత వచ్చిన వారికి బస చేయటానికి గదుల్లేదు. నాలుగుమాడావీధుల్లో గదులున్నా రాత్రి అయితే రేట్లు పెంచుకోవచ్చునని భావించిన యజమానులు బ్లాక్ చేసుకున్నారు. సింగిల్ గది రూ.2500లు ఖరారు చేసి దోచుకున్నారు. ఇక వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.పోలీసులు సూచించినా, భక్తుల నుంచి ఇబ్బందులు దేవస్థానం అధికారుల దృష్టికి తెస్తున్నా ఎందుకో పట్టించుకోవటం లేదు. ఇందులో ఆంతర్యమేమిటో ఆ ముక్కంటీశునికే ఎరుక.

## కాశిపెంట్లలో దొంగలు పడ్డారు..!

### సుమారు 10 సవర్లు బంగారు, 70 వేలు నగదు
### కత్తులతో బెదిరించి దోచుకెళ్ళిన వైనం

చంద్రగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:
మండల పరిధిలోని కాశిపెంట్లలోని ఓ ఇంట్లో దొంగలుపడి అందినకాడికి దోచుకుపోయినట్లు బాధితులు వాపోయారు. పోలీసుల వివరాల మేరకు .. గల్లా నాగేశ్వర్ నాయుడు, సుశీల దంపతులు, తల్లి ద్రౌపది నివాసంలో శుక్రవారం రాత్రి ఇంట్లోకి చొరబడిన దొంగలు మహిళలను కత్తులతో బెదిరించి చేతులు కటేశారు. బెడ్ రూమ్‌లో వున్న నాగేశ్వర్ నాయుడు అమెరిలోని తన కుమారుడితో ఫోన్‌లో మాట్లాడుతూ అరుపులు విని దొంగలు పడ్డారని కుమారుడితో అన్నాడు. దీంతో కుమారుడు కాశిపెంట్ల మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం నాయుడుకు సమాచారం ఇవ్వడంతో ఆయన గ్రామస్థులను వెంటకుని ఇక్కడికి చేరుకున్నాడు. దీంతో అప్రమత్తమైన దొంగలు కారులో పారిపోయే క్రమంలో సుబ్రమణ్యం నాయుడు కారు అద్దాలను ధ్వంసం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దొంగలు మహిళల నుండి 10 సవర్లు బంగారు. ఇంట్లోని రూ.70 వేలు నగదు దోచుకుపోయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం సంఘటనా స్థలికి క్లూస్ టీమ్‌తో వెళ్ళారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### కాణిపాకం ఆలయంలో
## అక్టోపస్ మాక్‌డ్రిల్



ఆలయ భద్రతపై ఆలయంలో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఆక్టోపస్ దళాలు , డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం భద్రతపై శుక్రవారం రాత్రి ఆక్టోపస్ భ ద్రతా దళాలు మాక్‌డ్రిల్ నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఆలయం మూసి వేసిన అనంతరం ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఏఎస్పీలు రాజశేఖర్‌రాజు, నందకిషోర్, ఆక్టోపస్ డీఎస్పీ తిరుమలయ్యల ఆధ్వర్యంలో ఆక్టోపస్ దళాలు పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక, ఆరోగ్యశాఖల అధికారులు, సిబ ్బందితో కలిసి ,మాక్ డ్రిల్ ఉ గ్రవాద నిరోధక వ్యాయామం నిర్వహించారు. ఉగ్రవాదుల దాడులను ఎలా నివారించాలనే విషయమై స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం ప్రణాళికలు సిద్ధం చేసి రాత్రి ఆలయంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు.ఈసందర్భంగా ఉగ్రవాదుల నుండి ఏదైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే ఏవిధమైన చర్యలు చేపట్టాలనే విషయమై వారు శుక్రవారం రాత్రి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిత్తూరు డీఎస్పీ సాయినాథ్,రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడు, చిత్తూరు పోలీసు శాఖ అధికారులు, ఐరాల తహశీల్దార్ లోకేశ్వరి,కాణిపాకం పీహెచ్‌సీ డాక్టర్ డాక్టర్ రాజేశ్వరి, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఏఈఓలు శివాంజనేయులు, పవన్, కాణిపాకం ఎస్సై నరసింహులు, బాంబ్‌స్క్వాడ్ బృందం,అగ్నిమాపక శాఖ బృందం తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న
## రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు



ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు

పూతలపట్టు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త
పి. కొత్తకోట, పాకాల రహదారి నందు అమర్ రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ 5000 మంది విధులకు ద్విచక్ర వాహనాలు షిఫ్టు డ్యూటీ వారిగా రాత్రి వేళలో వెళ్లాలన్న ద్విచక్ర వాహనదారులు వెళ్లాలన్న పొగ గొట్టం లోకి నీళ్లు వెళుతున్నాయి. దీంతో భయాందోళన గురవుతున్నారు. గతంలో ఉన్న పోటు కనుమ రైల్వే గేట్‌ను దక్షిణ మధ్య రైల్వే తీసివేసి అండర్ బ్రిడ్జిని నిర్మించారు. కాంట్రాక్టర్ వైఫల్యం కారణంగా సక్రమమైన ప్లాన్ ఆఫ్ యాక్షన్ లేకపోవడం వల్ల వర్షం పడితే నీరు బ్రిడ్జి కింద నీరు చెరువుల తలపించడం ప్రయాణికులకు సంకటంగా మారింది. అటు అమర్ రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కి వెళ్లే ఉద్యోగుల పరిస్థితి, వారి వాహనాల పరిస్థితి దయనీయంగా మారింది. అందులో పి కొత్తకోట పాకాలకు వెళ్ళుటకు బ్రిడ్జికి ఇరువైపులా రహదారి సూచికలు లేకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా చవి చూడటం జరుగుతున్నది ఇకనైనా దక్షిణ మధ్య రైల్వే ఇంజనీరింగ్ అధికారులు రాష్ట్ర రోడ్డు రవాణా అధికారులు దీనిపై కలగజేసుకుని అటు ఉద్యోగుల సమస్యని ఇటు ప్రజల అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని మరమ్మతులు చేయవలసిందిగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా చవటపల్లి గ్రామం నందు రైల్వే అండర్ బ్రిడ్జి కింద నీరు చెరువుల తలపించడం ప్రయాణికులకు నరకంగా మారింది.

## ఎస్వీయూలో పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమం

తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాత వార్త:



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ప్రభుత్వ దిశా నిర్దేశంతో ప్రతి నెల మూడవ శనివారం జరిగే పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు.యస్వీయూలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నెహ్రూ ప్లాజా వద్ద ఉపకులపతి ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఆచార్యులు, బోధనేతర సిబ్బంది,పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ పథకాలు సద్వినియోగం



ఎస్టీ కాలనీ గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్ సుమిత్‌కుమార్

### పక్కాగా పరిసరాలు పరిశుభ్రం
### నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పన : కలెక్టర్

గుడిపాల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:
ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందడుగు వేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ గిరిజనులకు పిలుపునిచ్చారు. గుడిపాల మండలం అనుపు ఎస్టీ కాలనీలో కలెక్టర్ సుమిత్‌కుమార్ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి మాట్లాడుతూ విద్య ద్వారా మెరుగైన జీవన విధానం పొందవచ్చునని ప్రతి గిరిజన కుటుంబంలోని పిల్లలను పాఠశాలలకు పంపి చదివించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచి పర్యావరణంను సంరక్షించి భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణం అందించడానికి నడుంబిగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్టీ కాలనీలోని గుడి ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గిరిజనులు వారి స్థితిగతుల్లో మార్పు జరుగాలంటే వారి పిల్లలను కచ్చితంగా బడికి పంపి చదివించాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని గిరిజనులు అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం గిరిజనులకు విద్య, వైద్యం అందిస్తోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలనీ వాసులు తాము ప్రస్తుతం నివాసం వుంటున్న ఇళ్ళు వర్షాలకు నానుతున్నాయని, తమకు పక్కా ఇళ్ళ నిర్మాణం చేపట్టి ఇవ్వాలని కోరగా రెండు వారాల్లో అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దారును కలెక్టర్ ఆదేశించారు. అలాగే తమ స్మశానానికి వెళ్ళాలంటే ప్రైవేటు వ్యక్తుల భూముల మీదుగా వెళ్ళాల్సి వుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గిరిజనులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తహసిల్దారు, స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి త్వరితంగా స్మశాన దారి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఇక్కడి నిరుద్యోగ యువతకు స్థానికంగా వున్న ఫ్యాక్టరీలో శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంటామని, ఆడపిల్లలు కంప్యూటర్ విద్యకు సంబంధించి నైపుణ్య శిక్షణ పొందాలని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. కాలనీలో మొత్తం 46 గృహాలు వున్నాయని తమకు ఒక ఓవర్‌హెడ్ ట్యాంకు మంజూరు చేయాలని ప్రజలు కోరగా గ్రామానికి రెండు ట్యాంకులు మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు శ్రీనివాస్, ఎంపిడిఓ కుమార్, డ్వామా ఎపిడి సుబ్రమణ్యం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విజయపురం ఎంపిపిగా మంజు బాలాజీ



విజయపురం, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :
విజయపురం మండల ప్రజా పరిషత్ (ఎంపిపి) అధ్యక్షురాలిగా మంజు బాలాజీని నియమిస్తూ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపిపిగా వున్న తుపాకుల జమున వ్యక్తిగత కారణాలతో ఈ నెల 15వ తేదీన తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆమె రాజీనామా ఆమోదిస్తూ ఆ స్థానంలో వైస్ ప్రెసిడెంట్‌గా వున్న మంజు బాలాజీని ఎంపిపిగా నియమించారు. గత వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా వున్న ఆర్.కె.రోజా విజయ పురం ఎంపిపి స్థానం జన రల్‌కు రిజర్వ్ అయిన ప్పటికీ ఎస్టీ కులానికి చెందిన జము నకు ఎంపిపిగా అవకాశం ఇచ్చా రు. ఎంపిపిగా జమున 4 సంవత్స రాల 3 నెలల పాటు పదవిలో కొనసా గారు. గత ఎన్నికల్లో మండలంలో 9 ఎంపిటిసి స్థానాల్లో 9 మంది వైసిపికి చెందిన వారే గెలిచారు. శ్రీహరిపురం ఎంపి టిసి లక్ష్మీపతిరాజు ఎన్నికలకు ముందు టిడిపిలో చేరారు. విజయపురం ఎంపిటిసి దశరథ ప్రభుత్వో ద్యోగం రావడంతో రాజీనామా చేశారు. ఎంపిపిగా ఎంపికైన మంజు బాలాజీ శనివారం మరికొందరు సహచర నాయకులతో కలిసి నగరిలోని మాజీ మంత్రి ఆర్.కె.రోజాను కలిశారు. తనకు ఎంపిపిగా అవకాశం కల్పించిన ఆమెను శాలువాతో ఘనంగా స త్కరించారు. ఈ సందర్భం గా రోజా మాట్లాడుతూ పదవిలో బాధ్యతాయు తంగా వ్యవహరిస్తూ ప్రజలకు సేవలందించాలని నూతన ఎంపిపికి ఆమె సూచించారు.

## అమావాస్య ఉత్సవం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా శనివారం అమావాస్య సందర్భంగా భక్తుల భాగస్వామ్యంతో నందిసేవను నిర్వహించారు. సాధారణంగా అమావాస్య సందర్భంగా స్వామి అమ్మవార్ల ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఈ అమావాస్య సందర్భంగా తిరుపతికి చెందిన లీలా చంద్రారెడ్డిలు నంది సేవకు సొమ్ములు చెల్లించారు.ఈ నేపథ్యంలో శనివారం రాత్రి కన్నుల పండువగా నంది సేవను నిర్వహించారు. ఉభయదారులతో పాటు ఆలయ ఇన్స్‌పెక్టర్ సుదర్శనంనాయుడు,సిబ్బంది రజనీ,సురేష్,శేఖర్‌లు పర్యవేక్షించారు.బంగారునందివాహనంపై స్వామి సింహవాహనంపై అమ్మవారు ప్రతిష్టించి ఊరేగింపు జరిపారు.

## క్యూలైన్‌లో ఎండలో ఎండుతూ.. వర్షంలో తడుస్తూ...



తిరుచానూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
తిరుచానూరు అమ్మవారి భక్తులు సుపథం క్యూలైనులో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉచిత దర్శనం, 50రూ, 100రూ, క్యూలైనులో భక్తులు పూర్తి సురక్షితంగా ఆలయంలోనికి ప్రవేశిస్తున్నారు. అయితే శీఘ్రదర్శనం కొరకు భక్తులు సుపథం టికెట్ ద్వారా త్వరతగతిన అమ్మవారిని దర్శించుకోగలమని 200 టికెటుకు ప్రాముఖ్యత ఇస్తుంటారు. ఈ క్యూలైను క్యూ కాంప్లెక్స్ నుండి ఆలయానికి ప్రవేశించే మార్గ మధ్యలో కొంత దూరం ఓపెన్ క్యూ లైన్ వుండ డంతో మహిళలు, చిన్నారులు, వృద్ధులతో పాటు భక్తులందరూ ఎండకు ఎండుతూ వర్షంలో తడుస్తూనే లోనికి వెళ్ళవలసి వస్తున్నది. గతంలో ఈ కారణంగా ఇక్కడ క్యూలైనులు శాశ్వత షెడ్ నిర్మాణం సాధ్యపడని విషయం విధితమే.తద్వారా ఈ రోలింగ్ షెడ్ ఇటు భక్తులకు, అటు అమ్మవారి వాహన సేవకు అనుకూలంగా ఏర్పాటుచేసి నిర్వహించేవారు. అయితే ఆగష్టు 8 వ తారీకు అమ్మవారికి ఎంతో విశిష్టంగా నిర్వహించి న వరలక్ష్మివ్రతం రోజు బంగారురథం ఊరేగింపు కారణంగా రోలింగ్ షెడ్లను తాత్కాలికంగా అక్కడ నుండి తొలిగించారు. అనంతరం సుమారు 40 రోజులు గడిచినప్పటికి తిరిగి రోలింగ్ షెడ్ భక్తులు వినియోగించక పోవడంతో భక్తులు ఎండకు వానకు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ప్రధానంగా వర్షాలు అధికంగా పడుతుండటంతో బ్రేక్ సమయాలలో దాదాపు 10 నుండి 15 నిముషాలు తమ చిన్నారులు వృద్ధులతో తడుస్తూ, నానుతూ తీవ్ర ఇక్కట్లకు గురి అవుతున్నారు. గోవింద నామాలతో భక్తులు కేకలు వేస్తూ తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా వర్షాకాలంను దృష్టిలో వుంచుకుని ఓపెన్ క్యూ లైనులో కాకుండా ఉపరితలం కలిగిన రోలింగ్ షెడ్లను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా వుందని భక్తులు కోరుతున్నారు.

# టాటా డిజిటల్ వైద్య సేవలపై శిక్షణ

శాంతిపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో స్థానిక మండల కార్యాలయంలో డ్వాక్రా మహిళలు, సంఘమిత్రలకు టాటా డిజిటల్ వైద్య సేవలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్ కుమార్ మాట్లాడుతూ కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ప్రజల ఆరోగ్య స్థితి ఎప్పటికప్పుడు తెలుసుకుని వారికి తగు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. మండలంలో ఇదివరకే 4540మంది ఫోన్ నెంబర్లు సేకరించి వారికి ఐడి ఇచ్చారని, మిగతా ఏడువేల మంది ఫోన్ నెంబర్లను సచివాలయ సిబ్బందికి అందించాలన్నారు. కార్యమ్రంలో డిఆర్‌డిఎ అధికారులు, ఎపిఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర సాధనకై కట్టుబడి ఉండాలి

పాలసముద్రం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పాలసముద్రం మండలం మణిపురం ఎస్టీ కాలనీలో శనివారం స్థానిక మండల అభివృద్ధి అధికారి సతీష్ అక్కడి ప్రజలందరిని సమావేశపరిచి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరు వారి చుట్టుపక్కల పరిసరాల కొరకు కొంత సమయం కేటాయించి తనవంతుగా శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని, ఈరోజు శుభ్రత గురించి నేను చేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడం లో సహాయం చేస్తుందని నమ్ముతూ ఈరోజు నుంచి నాతోటి వారికి కూడా ప్రకృతి పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను మరియు హరితంధ్రప్రదేశ్ కి అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ ఎపిఓ మార్గరెట్ , ఉపాధి హామీ టి ఏ లు రామ్మూర్తి, బాబు , డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శంకర్ , వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర దేవాదాయ, దర్మధాయశాఖ ఆదేశాల మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో స్వర్ణాంధ్ర-స వ్చ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మొదటగా ఆలయ సిబ్బందితో స్వచ్ఛాంద్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే, ఈఓలు దేవస్థానం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, దేవస్థానం నూతన ఛైర్మన్ మణినాయుడు, ఏఈఓలు ధనుంజయ, ఎస్వీ,కృష్ణారెడ్డి,రవీంద్రబాబు, ప్రసాద్, ధనపాల్, సీఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, దేవస్థానం సిబ్బంది, స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాణిపాకం దేవస్థానం సిబ్బందికి బ్రహ్మోత్సవ బహుమానం

***కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో ఇటీవల జరిగిన స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలు విజయవంతంకు కృషి చేసిన దేవస్థానం సిబ్బందికి శనివారం బ్రహ్మోత్స వం బహుమానంగా బియ్యంను పంపిణీ చేశారు. స్వామివారి బ్రహ్మోత్స వాలు విజయవంతం చేయడానికి కృషి చేసిన సిబ్బందికి



బియ్యంను బహుమతిగా అందజేస్తుంటారు. ఈమేర కు స్థానిక దేవస్థానం సామూహిక కళ్యాణ మండపం నందు స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ చేతుల మీదుగా అర్చకులు, వేదపండితులు, అధికారులు, సిబ్బందికి బియ్యం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం నూతన ఛైర్మన్‌గా నియమితులైన మణినాయుడు,ఈఓ కె.పెంచల కిషోర్, ఏఈఓలు ధనుంజయ, రవీంద్రబాబు, ప్రసాద్, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, బంగారుపాళ్యం ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడులతో పాటు ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల కలల సాధనకై కూటమి ప్రభుత్వం కృషి



**తవణంపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** దివ్యాంగుల కలల సాధనకై కూటమి ప్రభుత్వం పటిష్టమైన కృషి చేస్తోందని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ అన్నారు. శనివారం తవణంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ సమగ్రశిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గస్థాయి మెడికల్ అసెస్‌మెంట్ క్యాంప్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు తమ ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మెరుగైన వైద్యసౌకర్యాలు, సమాన అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓలు హేమలత, మోహన్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, బంగారుపాళ్యం ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి సునీల్ చౌదరి, నాయకులు దిలీప్,పట్నం గోపి, ప్రవీన్‌కుమార్, వైద్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో గర్భిణిలు,బాలింతలకు పౌష్టికాహారం

తవణంపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



తల్లి, బిడ్డల సంక్షేమం కోసం గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా చిరుదాన్యాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్నం అన్నారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 5 వరకు జరుగుతున్న 8వ రాష్ట్రీయ పోషణ మాసం-2025లో భాగంగా శనివారం మండలంలోని న్లపురెడ్డిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో 'సుపోషిత్ భారత్, సక్షం భారత్' కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరత్నం, అంగన్‌వాడీ కార్యకర్త సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# అర్ధగిరి ఆలయ ఉద్యోగి మురుగేష్ ఆకస్మిక మృతి

తవణంపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయ ఉద్యోగి మురుగేష్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. ఆలయంలో విధులు ముగించుకుని ఇంటికి చేరుకుని భోజనానంతరం నిద్రించారు. ఉదయం ఎంత సేపటికి లేవకపోవడంతో కుటుంబ సభ్యులు నిద్రలేపడానికి ప్రయత్నించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు కుటుంబసభ్యులు గుర్తించారు. మురుగేష్ మృతి పట్ల ఆలయ అధికారులు, సహ ఉద్యోగులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# శివాలయంలో 22వ తేదీ నుంచి నవరాత్రి ఉత్సవాలు

కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

పులిచెర్ల మండలం. కల్లూరు శ్రీ ప్రసన్న గౌరీ దేవి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ సోమవారం నుంచి నవరాత్రి ఉత్స వాలు ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్రరావు తెలిపారు. నవరాత్రి ఉత్స వాలు లో భాగంగా శివపార్వతుల ఆశీస్సు లతో భక్తులందరూ పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రసాదములు పొంది అమ్మవారి కృపా కటాక్షములతో, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామని ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్రరావు అన్నారు.

# యానాది కాలనీలో మౌలిక వసతులకు చర్యలు

రామకుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని బందార్లపల్లి పంచాయతీ యానాది కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు, నేతలు చర్యలు చేపట్టారు. ప్రజలకు అవసరమైన ఆధార్, రేషన్, గ్యాస్, మరుగుదొడ్లు, ధృవీకరణపత్రాలతో పాటు మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కార్యక్రమంలో నేతలు ఆనందరెడ్డి, సుబ్రమణ్యం, మురళీమోహన్, రాణెమ్మ, మంజునాథ్,నాగరాజు, వెంకటరెడ్డి అధికారులు హరినాథ్, జ్యోతి, మనోజ్, శంకర్ పాల్గొన్నారు.

# కెనమాకులపల్లిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

శాంతిపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని కెనమాకులపల్లి గ్రామంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఎంపిడిఓ పిఆర్ కుమార్ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పచ్చదనం పెంపు, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వాతావరణ కాలుష్యం తగ్గింపుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ శివయ్య, నేతలు ఉదయ్‌కుమార్, జనార్ధనరెడ్డి, ఎవి జయరాం, రమేష్, శివ, రాజారెడ్డి, శంకర్, రాజు పాల్గొన్నారు.

# ఘనంగా అనిల్ జన్మదిన వేడుకలు

కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

వల్లివేడు పృథ్వీ రెడ్డి ముఖ్య అనుచరుడు వైఎస్సార్సీపీ యువ నాయకుడు అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్ తండ్రి రామ చంద్రయ్య, గోవర్ధన్, ధాము, రుకేష్, కార్తీక్ పాల్గొనారు.



# ఇందిరమ్మ కాలనీలో పొంచివున్న ప్రమాదం

భారీ వర్షాలకు ఒరిగిన విద్యుత్ స్తంభం

పలమనేరు టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



బైరెడ్డిపల్లెలో వారం రోజులుగా రేయింబవళ్ళు కురు స్తున్న భారీ వర్షాలకు రహదారులు చెరువులను తల పిస్తున్నాయి. వాగులు, వంకలు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. చెట్లు విరిగి రహదారులపై పడి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. పశువులు, గొర్రెలు, మేకలు మేతకు వెళ్ళడంలేదు. ఈ నేపథ్యంలో బైరెడ్డిపల్లె సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రమాదం పొంచివుంది. ఓ 11 కెవి విద్యుత్ స్థంభం పక్కకు ఒరిగి పోయి ప్రమాదకరంగా వుంది. ఈ స్థంభం కింద పడితే హై ఒల్టేజీతో భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అదృష్టవశాత్తు ఇప్పటి వరకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఏ సమయంలో కూలుతుందో తెలియక స్థానికులు భయభ్రాంతులవుతున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

# భారీ ఎత్తున గుట్కా ప్యాకెట్లు ధ్వంసం

**పలమనేరు టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



పలమనేరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అక్రమంగా తరలిస్తూ భారీఎత్తున పట్టుబడ్డ గుట్కా ప్యాకెట్లను శనివారం పలమనేరు పోలీసులు నిప్పు పెట్టి ధ్వంసం చేశారు. పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 కేసుల్లో పట్టుబడ్డ నిషేధిత గుట్కా ప్యాకెట్ల బస్తాలను గొబ్బిళ్ళ కోటూరు సమీపంలోని మున్సి పల్ డంపింగ్ యార్డు వద్ద నిప్పు పెట్టి కాల్చి వేశారు. పలమనేరు డిఎస్పీ డేగల భాస్కర్, సిఐ మురళీ మోహన్, ఎస్ఐ లోకేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డులో గుంతలు పూడ్చాలంటూ ఉపాధ్యాయుల నిరసన.

పెద్దపంజాణి,సెప్టెంబర్20 ప్రభాతవార్త:



పుంగనూరు- బెంగుళూరు మార్గంలో కత్తార్లపల్లె గ్రామ సమీపంలో రోడ్డులోఏర్పడ్డ గుంతలుపూడ్చి ప్రమాదాలను నివారించాలని ఉపాధ్యాయులు పలువురు రోడ్డులో ఏర్పడ్డ గుంతల వద్ద నిలబడి నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో కత్తార్లపల్లె వద్ద రోడ్డులో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు, పాద చారులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు బోయకొండకు వెళ్లేభక్తులు తరచూ ప్రమాదాలకు గురైతున్నారని పేర్కొన్నారు.గతకొన్నేళ్ళుగా పుంగమ్మచెరువు కట్టనుంచి కత్తార్లపల్లె వరకు దాదాపు మూడుకిలోమీటర్ల రోడ్డు అధ్వాన్నంగా ఉందని కనీసం గుంతలు పూడ్చలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం,అధికారులు స్పందించి ఈ మార్గంలో ఏర్పడిన గుంతలు పూడ్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనాథ్‌రెడ్డి, గోపి,జనార్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీధర్,ప్రసన్నలక్ష్మీ,బావాజాన్,అమర్నాథ్,మురళి,సరస్వతి అన్నాదొరై,రఫీ తదితరలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజాభివృద్ధికి కృషి చేయాలి

- అనంత జెఎన్‌టియు వి.సి. ప్రొ.సుదర్శనరావు

కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



విద్యార్థులు తమ జ్ఞానాన్ని సమాజాభివృద్ధికి వినియోగించేందుకు కృషి చేయాలని అన ంతపురం జెఎన్‌టియు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శనరావు పేర్కొన్నారు. శనివారం కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో గ్రాడ్యుయేషన్ డే 2025ను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజసేవలో పాలు పంచుకోవాలన్నారు. ఇంజనీరింగ్ పట్టా పొందడం ఆరంభం మాత్రమే అని కృషి, క్రమశిక్షణతో జీవన ప్రయాణం కొనసాగించాలని సూచించారు. బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డా॥ బిసి నాగరాజ్ మాట్లాడుతూ పాతికేళ్ల ప్రస్థానంలో వేలాది మంది విద్యార్థులను ఉత్తమ ఇంజనీర్లుగా మలచడంతో వారు నేడు దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు. క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమన్నారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్, సెక్రటరీ సాగర్ రాజ్,ప్రిన్సి పాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సి పాల్ డా॥ భాస్కరన్, ఆర్‌అండ్‌డి డైరెక్టర్ డా॥ కోదండరామయ్య, విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చర్యలు

- ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు

కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



స్థానిక చంద్రన్న మార్కెట్ యార్డ్‌లో రైతులు తెచ్చే పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు కుప్పం ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. శనివారం ఆయన మార్కెట్ యార్డ్ లో రైతులు విక్రయాలకు తీసుకువచ్చిన టమోటా వేలం పాటలను పరిశీలించారు. మండీల యజమానులు బాక్సులకు సరిపడా టమోటాలనే తీసుకోవాలని అదనంగా రైతులనుంచి టమోటాలు సేకరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రైతులకు చెల్లించే బిల్లుల తీరును పరిశీలించారు. రైతులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంపట్ల ప్రభుత్వాల చర్యలు

కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మునాఫ్ పేర్కొన్నారు. శనివారం కంగుందిలో స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు అందజేసి ఉచితంగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు షరీఫ్, మాజీ సర్పంచ్ లోకేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దళితవాడలో సమస్యల పరిష్కారానికి చర్యలు

కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని చెక్కునత్తం పంచాయతీ దళిత వాడలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడ్తామని తహశీల్దార్ చిట్టిబాబు పేర్కొన్నారు. శనివారం ఆయన కాలనీలో పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. అర్హులైన వారికి రేషన్,ఆధార్, పి ంఛను, హౌసింగ్ పథకాల్లో లబ్ది కలిగించడంతో పాటు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ఐ వేణుగోపాల్, తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి, నేతలు మునిరత్నం, బాలు, వెంకటాచలం, రమేష్, వినోద్ పాల్గొన్నారు.

# డిఎస్సీలో ఎంపికైన వారికి ఘన సన్మానం

కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



స్థానిక హాకింగ్స్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ డిఎస్సీ 2025లో ఎంపికైన శబరినాథ్, మోహన్‌కుమార్‌లను శనివారం స్కూల్ ఛైర్మన్ ఎస్‌డి హఫీజ్ ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివృత్తుల్లోను ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందన్నారు. నిత్యం శ్రమిస్తూ సాధన చేసే వ్యక్తులు ఎక్కడైనా రాణిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. ప్రిన్సి పాల్ షబ్బీర్, వైస్ ప్రిన్సి పాల్ అరుణాసింగ్ చౌహాన్, కిండర్ గార్టెన్ కోఆర్డినేటర్ నదియా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్వరం విద్యుత్ ఉద్యోగుల డిఎ బకాయిలు చెల్లింపు

## - ఎస్ఇ కార్యాలయం ఎదుట విద్యుత్ ఉద్యోగుల నిరసన

చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



విద్యుత్ ఉద్యోగులకు ఇవ్వాల్సి న బకాయిపడ్డ డిఎలను సత్వరం మంజూరు చేయాలని విద్యుత్ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. చిత్తూరు ఎస్ఇ కార్యాలయం ఎదుట శనివారం విద్యుత్ ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ జెఎసి నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు ఇపిఎఫ్, జిపిఎఫ్ అమలు చేయడంతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమాన పనికి సమాన వేతనం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీనియార్టీ కల్గిన ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పలు విభాగాల్లో ఖాళీగా వున్న పోస్టులను సత్వరం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ జెఎసి జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, జాయింట్ సెక్రటరీ యాగ్నేష్, నగర జనరల్ సెక్రటరీ చంద్రమౌళి, నగర అధ్యక్షుడు చంద్రశేఖర్, సభ్యులు దేవసహాయం, లోకనాథం, జయశంకర్, విద్యుత్ జెఎసి నాయకులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

# బోయకొండ దసరా మహోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు : ఏకాంబరం

***బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 20 ప్రభాతవార్త***



శక్తిక్షేత్రం బోయకొండ దసరా మహోత్స వాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆయల ఇఓ, ఉపక మీషనర్ జె.ఏకాంబరం అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో ఈనెల 23నుంచి అక్టోబర్ 2వరకు శరవన్నవరాత్రుల ఉత్స వాలు జరుగుతాయన్నారు. ఈమేరకు రాష్ట్రంతోపాటు తమిళనాడు, కర్ణాటకల్లో దసరా మహోత్స వాలను గురించి కరపత్రాలు, పోస్టర్లు, సోషియల్ మీడియాల ద్వారా తెలిపామన్నారు. దసరా మహోత్స వాల్లో పాల్గొనే ఉభయదారులను ఉదయం నుంచి ఆహ్వానం పలికి అమ్మవారికి నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు చేస్తామన్నారు. సామాన్య భక్తులకు అమ్మవారి దర్శన వేళల్లో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**చౌడేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**



మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఐసిడిఎస్ ఎసిడిపిఓ సుజాత అన్నారు. పోషణ మాసోత్స వాలు, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగం గా సూపర్ వైజర్ సులోచనా ఆధ్వర్యంలో చింతమాకులపల్లి, పిఎల్ కొత్తూరుల్లో మాకే నామ్ ఏక్‌పేడ్ సందర్భంగా మొక్కలు నాటారు. అదే విధంగా ఎ.కొత్తకోటలో సూపర్ వైజర్ రాధ ఆధ్వర్యంలో పోషణ్‌మాలో భాగంగా సస్తనారీస్వశక్త్‌పరివార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలను గురించి వివరించారు. ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి విద్యార్థులకు అభినందనల వెల్లువ

చౌడేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్ల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అండర్-14 కోకో పోటీలు నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో పుదిపట్ల విద్యార్థులు మొదటి స్థానం, మేకలచిన్నేపల్లి పాఠశాల ద్వితీయ స్థానంలో నిలచాయి. ఆయా పాఠ శాలల ప్రాంగణంలో విజేతలకు అభినందన సభలు ఏర్పాటు చేసి క్రీడాచతురతను కొనియాడారు. అదే విధంగా కోకోలో ప్రతిభ కనబరచిన పందిళ్ళపల్లికి చెందిన భోగి సుబ్రమణ్యం కుమారుడు భోగి వినయ్‌ను ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు అభినం దించారు.

# స్వచ్ఛ ఆంధ్ర పరిసరాల పరిశుభ్రత

**పూతలపట్టు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



మండల పరిధిలో ఉన్న గువ్వల కాలనీలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ గుంటూరు మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి శనివారం కొంత సమయం కేటాయిస్తానని నా వంతు కృషి చేస్తానన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసులమని, ఈవోపీఆర్డి శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా రాధారాణి

సదుం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

సదుం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రాధారాణి శనివారం పదవి బాధ్య తలు స్వీకరించారు. ఆమె తిరుపతి జిల్లా కేవీబి పురం మండలంలో ఏవోగా పని చేస్తున్నారు. అక్కడ నుంచి ప్రమోషన్‌పై సదుంకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తానని చెప్పారు.

# నాగబాబులు కలిసిన చిన్నా రాయల్

పుంగనూరు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణి దెల పవన్ కళ్యాణ్ ను మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర హస్తకళా నైపుణ్యా భివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్‌తో కలిసి పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి సిరివేలు చిన్నా రాయల్ , తంబళ్లపల్లె ఇన్చార్జి పోతుల సాయి నాథ్ , పీలేరు ఇన్చార్జి బెజవాడ దినేష్ , మర్యాద పూర్వకంగా కలిసి కలంకారి శాలువాతో సత్కరించారు. శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా కొట్టే సాయి ప్రసాద్ కు ఇవ్వడంపై జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ ఒక సామాన్యుడికి పట్టంకట్టిన నేత మీరే అని ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్, ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌లను కలసి డా.హరిప్రసాద్, కొట్టే సాయిను అభినందించారు.తదుపరి తిరుపతి, శ్రీకాళహస్తి తీర్థ ప్రసాదాలు అందించారు.

# రెండో రోజు దస్తావేజు లేఖరుల సమ్మె

పలమనేరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



పలమనేరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు పెన్ డౌన్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు కూడా సమ్మె చేశారు. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనులు స్థంభించి పోయాయి. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా తెచ్చిన (2.0)జిఓ వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపిస్తూ రాష్ట్ర దస్తావేజు లేకరుల సంఘం ఇచ్చిన పిలుపు ఈ నెల 19.20 తేదీల్లో రెండు రోజుల పాటు పెన్ డౌన్ కార్యక్రమం చేపడుతున్న విషయం తెల్సిందే. ఈ సందర్భంగా సంఘం పలమనేరు డివిజన్ శాఖ నాయకుడు జగ్‌మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టి జిఓ ఇబ్బందులకు గురి చేస్తోందని సాఫ్ట్ వేర్‌లోని సాంకేతిక లోపాల వల్ల దస్తావేజుల తయారీ జఠిల మౌతోందని తెలిపారు.

# ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం

పలమనేరు టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

జిల్లా ఎన్నికల సహాయ అధికారి (డిఆర్ఓ) మోహన్‌కుమార్ అధ్యక్షతన పలమనేరు పట్టణంలోని మదనపల్లె రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో శుక్రవారం రాత్రి పలమనేరు డివిజన్ స్థాయి ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ మేకింగ్ ఎలక్రోల్ డేటా పేరుతో జరిగిన ఈ సమావేశంలో 2002 నుండి 2025వరకు జరిగిన ఓటర్ల నమోదు, ఎంత మంది ఓటర్లుగా ఉన్నారు అన్న కీలక అంశాలపై చర్చించారు. చివరకు బిఎల్ఓలు ఇంటింటి సర్వేలు చేసి ఎంత మంది మృతిచెందారు, ఎంతమంది ఊర్లు ఇళ్ళు వదలి వెళ్ళారు, ఎంత మంది నికరంగా వున్నారు అన్న విషయం తేల్చాలని నిర్ణయించారు. పలమనేరు ఆర్డీఓ భవాని, పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల అధికారులు. సహాయ ఎన్నికల అధికారులు, బూత్ కమిటీల అధికారులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

పెనుమూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



గ్రామాల్లో పారిశుధ్యం పట్ల ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపిడిఓ నీలకంఠేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం పంచాయతీ కృష్ణ యానాది కాలనీలో శనివారం ఎంపిడిఓ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. గ్రామంలో తాగునీటి అవసరాలకు సింథిటిక్ ట్యాంకు, బోరుకు మోటరు ఏర్పాటు, స్మశాన స్థలంకు సరిహద్దులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ తీగల సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు ఈ గ్రామసభలో అధికారులను కోరారు. ఈ గ్రామసభ ద్వారా అధికారులు రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికేట్లు, విద్యుత్ కనెక్షన్లు, మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు లేని కుటుంబాలను గుర్తించారు. హౌసింగ్ ఎఇ దాము, ఎపిఓ గుణశేఖర్, ఎటిఎం చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

పాలసముద్రం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పాలసముద్రం మండలంలో ప్రశాంత వాతావరణం కల్పించడం, ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు కల్పించడమే పోలీసుల లక్ష్యమని ఎస్సై చిన్నరెడ్డప్ప అన్నారు. చట్టవ్యతిరేక పనులు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే 112 కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# తిరుపతి డివిజన్

## వైభవంగా అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు



చంద్రగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారి దేవినవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. స్థానిక అమ్మవారి ఆలయంలో శనివారం ఆలయ పాలక మండలి, అధికారులు, నాయకులతో కలసి దేవి నవరాత్రి పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అధికారులు, పాలక మండలి, నాయకులు సమన్వయంతో వ్యవహరించి కలసి కట్టుగా ఉత్సవాలలో ఎక్కడా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఆలయ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో వాహన సేవలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ తీగలను సవరించాలన్నారు. ఈఈ చిన్న రెడ్డెప్ప, డిఈ శేషాద్రి రెడ్డి, ఏఈలు నాగరాజ వాహన సేవలకు తమ సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో వుంటారని అన్నారు. తహశీల్దార్ శివరామ సుబ్బయ్య ఉత్సవాలకు తమ విఆర్ఓలతో సేవలందించనున్నట్లు తెలిపారు. చంద్రగిరి పాతపేటకు చెందిన రాజగోపాల్ శెట్టి వెండి తాపడంతో వాహనాన్ని తయారు చేయించి అమ్మవారికి ఎంఎల్ఏ చేతులమీదుగా అందజేయనున్నట్లు ఆలయ అర్చకులు సూరిస్వామి ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్ళడంతో దాతను వేధిక వద్ద పూలమాలతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మమత, మార్కెట్ యార్డు ఛైర్మన్ గౌస్‌భాషా, సింగిల్‌విండో ఛైర్మన్ రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, డాక్టర్ వాసు, దుబాసిఒ రామమూర్తి, గిరిధర్‌రెడ్డి, మంగాపురం భాస్కర్ రాయల్‌లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం భావితరాల ఉనికికి భంగం : కమిషనర్



పుత్తూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : ప్లాస్టిక్ వినియోగం వల్ల భావితరాల ఉనికికి భంగం కలుగుతుందని మునిసిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ అన్నారు. స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో శనివారం పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. అలాగే వ్యర్థాలు ఉత్పన్నమయ్యే దగ్గరే వేరు చేయాలని సూచించారు. విద్యార్థులతో పచ్చదనం-పరిశుభ్రతకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. అంతేకాకుండా క్లీన్లీనెస్ టార్గెట్ యూనిట్ (సిటియు)ను సుందరంగా మార్చి స్వచ్ఛ పుత్తూరు-ఆరోగ్య పుత్తూరుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మునిసిపల్, సచివాలయ, మెప్మా సిబ్బందితో కలిసి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.

## చట్టాలపై అవగాహన అవసరం : సీనియర్ సివిల్‌జడ్జి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: ఉపాధి హామీ పథకాలు చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి వివరించారు. మున్సిపల్ కార్యాలయంలోని సమావేశం భవనంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు విశేష సంఖ్యలో మహిళలు పాల్గొన్న ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేడు ఉపాధి హామీ పథకాలు ఎంతో ప్రయోజన కరంగా ఉంటాయన్నారు. కాబట్టి వాటిపై ప్రతి మహిళ అవగాహన కల్గి ఉండాలన్నారు. ఆమెతో పాటు జూనియర్ సివిల్‌జడ్జి కృష్ణప్రియ, మున్సిపల్ కమిషర్ భవానిప్రసాద్ టూటౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డిలు న్యాయవాదులు తెలిపారు.

## యస్వీయూలో హిందీ జాతీయ సదస్సు

తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: యస్వీయూలో హిందీ విభాగంలో హిందీ దివస్ సందర్భంగా హిందీ సప్తహ్ అండ్‌ఖిహిందీ భాష వర్తమాన సమయ్‌కీ చునౌతియా ఔర్ సంభావనాయే ఖీ అనే విషయంపై ఒక రోజు జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ హిందీ గొప్పదనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఓరియంటల్ డిగ్రీ కాలేజ్, పద్మావతి డిగ్రీ కాలేజ్ విద్యార్థినీ,విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

## బిజెపిచే రక్తదాన శిబిరం



చంద్రగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: బిజెపి చంద్రగిరి మండల అధ్యక్షుడు కాకిమాను మునిరాజు అధ్యక్షతన నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తెలిపారు. భారత ప్రదాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "సేవా పక్వాడ్" కార్యక్రమంలో భాగంగా శనివారం బైపాస్ వద్ద గల ఢిల్లీ హోటల్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిజిల్లి మధుసూదన్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని, కార్యదర్శులు కాయం హరినాద్ రెడ్డి, శ్రీదర్‌బాబు, రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యుడు సుబ్రమణ్యం యాదవ్, నాయకులు సునీల్‌కుమార్, మునిగంగిరెడ్డి, టి.ఏ.వి.ప్రసాద్, ప్రశాంతి, ఇందుశేఖర్, దొరస్వామి, నరేష్‌కుమార్ నాయుడు, కృష్ణ, పుష్పలత, మోహన్‌రాజు, పురుసోత్త రెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు పూర్వ విద్యార్థుల సన్మానం



తొట్టంబేడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును అందుకున్న ఉపాధ్యాయుని పూర్వ విద్యార్థులు శనివారం సత్కరించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా తొట్టంబేడు మండలం సాంబయ్యపాళెం ఫౌండేషన్ స్కూల్‌లో పని చేస్తున్న కయ్యూరి బాల సుబ్రమణ్యంను సత్కరించారు. వరదయ్యపాళెం మండలం ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు,జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత లతాను 1987-88 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమాల్లో ఎన్‌డి శివ, విజయకుమార్, ప్రదీప్,హరీష్, నాగేషు, రాజశేఖర్, బాల, ప్రసాద్‌స్వామి, మధు, యాసిన్, శ్రీ వాత్సవ్,శ్రీధర్, వెంకటకృష్ణ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ ఆశయాలే మార్గదర్శకం



తొట్టంబేడు,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆశయాలే మార్గదర్శకమని పేట బ్రదర్స్ అన్నారు. శనివారం 'మన పర్యావరణం మన బాధ్యత' అనే కార్యక్రమాల్లో భాగంగా ప్రతినెల మొదటి,మూడవ శనివారం ఈ కార్యక్రమాలు నిర్వమిస్తున్నామన్నారు. పేట బ్రదర్స్ సారథ్యంలో జరిగిన కార్యక్రమాల్లో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్,పేట చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, లక్ష్మణ్, దినేష్, గంధం శ్రీను, నవీన్, మణి, కల్లిపూడి వెంకటేష్, మునిచంద్ర, భాను ప్రకాష్, చెంబేటి జానీ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సహాయకుల ఆందోళన



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట శనివారం గ్రామ సహాయకుల సంఘం ఆందోళన చేపట్టింది. రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటి మేరకు ఆందోళన చేపట్టినట్లు వివరించారు. గ్రామ రెవెన్యూ సమాయకులకు ఎన్నికల ముందు ఎన్నో హామీ లిచ్చారని అరచేతిలో స్వర్గం చూపారని కానీ వాటిని అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు. ఆందోళనను సిపిఐ నియోజకవర్గ ఇన్‌చార్జి జనమాల గురవయ్య సారథ్యంలో విఆర్‌ఏలు ఆందోళలు చేపట్టారు. వినతి పత్రం ఎఓ శాంతికి వినతి పత్రం అందించారు. తరువాత ఆర్‌డిఓ భానుప్రకాష్‌తో చర్చించారు.

## విద్యార్థినులు జంక్ ఫుడ్‌కు దూరంగా వుండాలి



చంద్రగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: విద్యార్థినులు జంక్‌ఫుడ్‌కు దూరంగా వుండాలని ఐసిడిఎస్ సిడిపిఓ పి.ఆర్.ప్రదీప అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం "రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎదుగుతున్న వయస్సులో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లల ఆహారపు అలవాట్లు, దినచర్యలు, శారీరక శ్రమ వంటి విషయాలలో శ్రద్ధవహించాలన్నారు. లెక్చరర్ రాధాకుమారి, ఎంపిహెచ్‌ఇబ్యు వసంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్యాన మహాయజ్ఞ కార్యక్రమం.



తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: పుణ్యక్షేత్రంలో శ్రీవారి పాదాల చెంత పి ఎం సి ఛానల్ నిర్వహణలో కన్నుల పండుగగా ధ్యాన మహా యజ్ఞం శనివారం ఐదో రోజున సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి విశేష సంఖ్యలో ధ్యానులు పాల్గొని ఆహ్లాదంగా ఆత్మ జ్ఞానాన్ని పొందుతున్నారు. ఐదవ రోజున విశేష సంఖ్యలో ధ్యానులు పాల్గొని విశ్వశాంతిని కాంక్షిస్తూ అఖండ సామూహిక మౌన ధ్యాన సాధన చేశారు. ధ్యాన బ్రహ్మర్షి పత్రీజీ మహాయోగి అని కొనియాడారు. అనంతరం ది పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ హైదరాబాదు చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి పిఎస్ఈ ఎస్ ఎం తిరుపతి అధ్యక్షులు కంచి రఘురాం ధ్యాన యజ్ఞం వైస్ చైర్మన్ సంగీత బాబు బ్రహ్మర్షి ప్రేమా నాథు వీరరాఘవలను ఘనంగా సన్మానించారు.

## మెకానిక్ కుటుంబానికి ఆర్థిసాయం

తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్య చికిత్స పొందుతున్న మెకానిక్ దామోధర్ రెడ్డికి తిరుపతి టూవీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు,ఉపాధ్యక్షుడు ప్రభు,సహాయ కార్యదర్శి తేజారెడ్డి, కోశాధికారి బాబు, కమిటీ ఇన్చార్జ్ కేశవ ఉన్నారు.

## యూనిఫామ్ వితరణ చేసిన పూర్వ విద్యార్థులు



పాకాల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: పాకాల మండలం స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల నందు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వారిచే 30 మంది పేద విద్యార్థులకు 30 జతల ఏకరూప దుస్తులు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిఓఎస్ఏ ప్రెసిడెంట్ లింగయ్య నాయుడు మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో ఉండాలని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ప్రసాద్, లెక్చరర్ హరికృష్ణ, సీనియర్ అధ్యాపకులు జయ చంద్ర, గణిత శాస్త్ర అధ్యాపకులు హరినాధ ఆచారి, లైబ్రేరియన్ చంగల్ రాయ, ఎన్ఎస్ఎస్, పిఒ ముని రాజ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చేసే పనిలో దేవుణ్ణి చూసుకోవాలి

పాకాల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: పనిలోనే దేవుని చూసుకోవాలని తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు కో ఆర్డినేటర్ గౌరి శంకర్ రావు అన్నారు. ఆయన శనివారం పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన జీవితంలో చిన్నతనం నుండి చదువు పూర్తి అయ్యే లోపు ఏదో సమయంలో ఎవరో ఒక ఉపాధ్యాయుడు మనల్ని ప్రేమగా చూసుకొని ఉంటాడని అలాంటి వ్యకిని మనం మరిచిపోమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ అధికారి శివ శంకర్, సి.ఆర్.సి. ప్రధానోపాధ్యాయులు జయచంద్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం



తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: యస్.జి.యస్ ఆర్ట్స్ కళాశాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్. ఎన్.సి.సి, ఐక్యూఏసి సంయుక్తంగా హరిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. సత్యనారాయణ, అధ్యాపకులు విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు. పర్యావరణానికి కలిగే ఉపయోగాలను గురించిన అవగాహన కల్పించి, కళాశాల ఆవరణలో మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి. పరమేశ్వర,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా.పి. శివకుమార్,బి. సులోచనారాణి, ఎన్.సి.సి.ఆఫీసర్లు,పి ఉదయ,పి హరీష్ రెడ్డి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు అవగాహన కల్పించాలి



తిరుపతి విద్య,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం, స్థానిక బాలాజీ కాలనీ లోని శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాలలో 3,4,5వ తరగతుల విద్యార్థినులకు గుడ్‌టచ్ మరియు బ్యాడ్‌టచ్ అనే అంశంపై అవగాహనా కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు,మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసోసియేట్ డా.ఇ.కోన ప్రభ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చిన్నారులపై లైంగిక వేధింపులు,దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మావతి, ధనలక్ష్మి, మాధురి, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్. ఎం. ఇంద్రాణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా దసరా వేడుకలు



తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: స్థానిక జి ఎస్ మాడ వీధి నందు గల శ్రీ చైతన్య పాఠశాల యందు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఏజీఎం సురేష్ విచ్చేసి మాట్లాడుతూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ బాలాజీ, ప్రైమరీ జోనల్ ఇన్చార్జి సరస్వతి,ప్రిన్సిపాల్ సురేష్,డీన్ నరేంద్ర బాబు,సి అండ్ ఎం ఇంచార్జి దీప,ప్రైమరీ ఇన్చార్జి అర్చన, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర



పుత్తూరు రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: పుత్తూరు సమీపంలోని పిళ్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం శనివారం ప్రిన్సిపాల్ ఎస్.వి.కుమార్ నిర్వహించారు. ప్రిన్సిపాల్, మున్సిపల్ కమిషనర్, అధ్యాపకులు విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ సాగర్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి గొడుగుల మహోత్సవం



పుత్తూరు రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో తిరుమల శ్రీవారి పవిత్ర గొడుగులు 11వ సంవత్సరం సమరసత యాత్ర శనివారం ఉదయం పుత్తూరు పట్టణంలో దిగ్విజయంగా జరిగింది. స్థానిక ఆర్‌డీఎం గేటు దోశ కార్నర్ వద్ద శ్రీ శివానంద స్వామి పూజా కార్యక్రమం నిర్వహించారు. పుత్తూరు, పరిసర ప్రాంతాల్లోని ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, సంఘ నాయకులు బాలకృష్ణారెడ్డి, మురళమ్మ, గోవిందరాజులు, మోహన్, కుమారస్వామి, నిషిధరాజు, తొరూరు బాబు, ఆనంద మూర్తి, గోపి, ప్రసాద్, శరవణ, బీజేపీ బాబు, గిరి, ఆపస్ గౌరవాధ్యక్షులు మేకల సుబ్రహ్మణ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన జిల్లా వైద్యాధికారి



వడమాలపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా శనివారం వడమాలపేట ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బాలకృష్ణ నాయక్ మొక్కలు నాటారు. ఆరోగ్య కేంద్రం తనిఖీ నిమిత్తం వచ్చిన ఆయన రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సందీప్, సామాజిక ఆరోగ్యవైద్యాధికారి పురుషోత్తం రెడ్డి, సూపర్‌వైజర్ మురళి, ఉమామహేశ్వరి, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## రౌడీవిజాన్ని ఉపేక్షించేది లేదు : సీఐ

సత్యవేడు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: సత్యవేడులో ఎటువంటి రౌడీయిజానికి తావు లేదని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళీనాయుడు స్పష్టం చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవమరిస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. చట్ట వ్యతిరేక పనులు ఎవరైనా పాల్పడితే సీఐ మొబైల్ నెం.9440796766, ఎస్ఐ మొబైల్ నెం.9440796767కు సమాచారం అందించాలన్నారు.

## ఎన్నాళ్లకు... ఎన్నేళ్లకు!



రేణిగుంట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో రేణిగుంట బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్న విద్యుత్ స్తంభాన్ని టిడిపి అధ్యక్షుడు మహబూబ్ నేతృత్వంలో పంచాయితీ, ఏపీ ఎస్పీ డీసీఎల్, అధికారులు పోలీసు సమక్షంలో శనివారం ఎట్టకేలకు తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా సదరు విద్యుత్ స్తంభం ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తుండేది. విద్యుత్ పోల్ సమస్యను టిడిపి నేతలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమైన పోలును తొలగించాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ స్తంభాన్ని గ్యాస్ వెల్డింగ్ తో కట్ చేసి జెసిబి సాయంత్రం తొలగించి ట్రాఫిక్కు ఇబ్బంది కలగని ప్రదేశంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ జయచంద్ర, పంచాయితీ కార్యదర్శి మాధవి, ఏపీఎస్పీడీసీఎల్ అర్బన్ ఏఈ పుణ్యకోటి, టిడిపి రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, టిడిపి సీనియర్ నేతలు కన్నన్ రెడ్డి, నవాబు, పోలీసులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ సేవలు అనిర్వచనీయం

రేణిగుంట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: దేశాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సేవలు అభినందనీయమని బిఎంఎస్ జిల్లా కార్యదర్శి, బిజెపి యువ నాయకులు వెంకటాద్రి యాదవ్ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వారోత్సవాలు భాగంగా రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో కూటమినేతలు శనివారం అన్న సంతర్పణ చేశారు. దాదాపు 100 మంది పారిశుధ్య కార్మికులకు, నిరుపేదలకు ఆహారం బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో రేణిగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేశం, టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాగేశ్వరరావు, అన్నసంపల్లి ముచ్చేలి భాస్కర్ రెడ్డి,జనసేన నాయకులు మహబూబ్ బాషా, కార్యదర్శి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా కళాంగిని వేడుక



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: తిరుపతి ఐఐటి సారథ్యంలోశనివారం 'కళాంగిని వేడుక ఆర్ట్ వర్క్ షాప్‌ను' నిర్వహించారు.ఈ కార్యక్రమం సందడిగా మారింది. ఐఐటిలో కొత్తగా ఆర్టిస్టాది ఆర్ట్ క్లబ్‌ను స్థాపించారు. ఈ క్లబ్ సారథ్యంలో పలు సంప్రదాయ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు వివరించారు. రెండు రోజుల పాటు నిర్వహించదలచిన కళాంగిని వేడుక మొదటి రోజు శనివారం ఉల్లాస పూరిత వాతావరణంలో ఈ కార్యక్రమాలు సాగాయి. తిరుపతికి చెందిన మహిళా ఆర్టిస్టులు రాగిమాను శ్రీదేవి, జి.గాయత్రి దేవి,బత్తుల అర్చన, ఎస్ లావణ్యలు వర్క్‌షాపులో పాల్గొన్నారు. విద్యార్థులకు పెయింటింగ్‌లో మెళకులవను వివరించారు. ఈ ఆర్టిస్టులు ఫ్లోరల్, సీనరి పాట్ ఆడోర్మెంట్,పేపర్ డెకార్ అంశాల్లో విద్యార్థిని విద్యార్థులకు టిప్స్ నేర్పటంతో పాటు అవసరమైన సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమాల్లో ఫ్యాకల్టీ అడ్వైజర్ పంచేటి జష్ణవ్, ఆర్ట్ క్లబ్ హెడ్ ఆర్సారుబీన్, మెంటర్ రోహన్, రతన్,క్లబ్ సభ్యులు బియస్ఎన్ కౌశిక్, రిషికేశ్‌రెడ్డి, స్వాత్విక్, ఇల్యానం, జి.హర్షవర్ధన్,రూబితా రంగనాధన్, సద్దార్ధ గుంటూరు నాగశ్వేత, శ్రీవర్షిణి, రుతిక, ప్రేక్షిదర్నే, వీరాసాయి సంతోష్, అబ్బాదాసరి, చైతన్య,మేఘమెహతా పాల్గొన్నారు.

## శివయ్య సేవలో అమృతానంద స్వామి



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో జగద్గురు అనంత్ శ్రీ స్వామి అమృతానంద దేవ్ తీర్థ జీ మహారాజ్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శారదా శార్వగ్య పీఠం జమ్ముకాశ్మీర్‌కు చెందిన సాధవులు తమ సహచరులతో వచ్చారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసినారు. ఇఓ ఛాంబర్‌లో వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను ఇఓ డి.బాపిరెడ్డి అందించారు. ఏర్పాట్లను ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఎపిఆర్‌ఓ రవి పర్యవేక్షించారు.

## జనసేన నాయకులకు కలసిన కొట్టే



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా ప్రకటించిన జనసేన చిత్తూరుజిల్లా ఉమ్మడి కార్యదర్శి కొట్టేసాయి శనివారం విజయవాడలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్‌ను కలసి ధన్యవాదాలు తెలిపారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు మహోన్నత స్థానం కల్పించారని పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపాడుతానని శ్రీకాళహస్తీశ్వరాలయంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిజాయితి పాలనకు శ్రీకారం చుడతానని వివరించినట్లు తెలిసింది. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీకి మంచిపేరు తెస్తానని వివరించి నట్లు సమాచారం. జనసేన పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఆయనతో పాటు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ ఉన్నారు.

## చుక్కల నిడిగల్లులో స్వచ్ఛంద్ర



శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: మండలం చుక్కల నిడిగల్లు గ్రామంలో శనివారం స్వచ్ఛాంధ్రలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఇఓ పిఆర్‌డి పద్మజ సారథ్యంలో పారిశుధ్యంతో పాటు వాతావరణాన్ని కాపాడే ఆక్సిజన్ అందించే మొక్కలను నాటే కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి ఒక్కరు నాటిన చెట్టును కాపాడుటకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి చెంచయ్య, సచివాలయ సిబ్బంది గ్రామమహిళలు పాల్గొన్నారు.

## కోట్లు విలువ జేసి భూమి కబ్జా!



తిరుపతి హెల్త్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: తిరుపతి ఎమ్మెల్యే. అతని అనుచరులు రౌడీ మూకలతో తిరుపతి నగర నడిబొడ్డున రూ.కోట్లు విలువ జేసే తమ భూమిని వారందరూ కలిసి కబ్జా చేస్తుంటే పోలీసులు పట్టించుకోక పోవడం దారుణమని బాధితులు ప్రవీణ్, నిర్మల, శశికళ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాసరిమఠం, ఎస్టీవీనగర్ సర్వే నెం.72/1బిలోని 43 సెంట్ల భూమిలో 12 సెంట్ల భూమి రోడ్డుకు పోగా మిగిలిన మా భూమిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆయన అన్న కుమారుడు శివ, కొంత మంది జనసేన కు సంబంధించిన మధు,హరి, ఆటోనగర్ మూర్తి, దుర్గసముద్రం చందు, మరికొంత మంది రౌడీలు దౌర్జ్యంగా వచ్చి రూ.కోట్ల విలువ జేసే మా భూమిని కోర్టులో ఉన్నా కబ్జా చేయడం జరిగిందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధపడ్డారు. కలెక్టర్, ఎస్పీ వెంటనే స్పందించి న్యాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు వారి బంధువులు పాల్గొన్నారు.

## ఉత్తమ పీఈటీగా సావిత్రికి ఘన సత్కారం

కేవీబీ పురం, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు నుంచి అన్ని రకాలుగా అవార్డులు తీసుకొస్తున్న ఆమె ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన సావిత్రిని యూటీఎఫ్ కేవీబీ పురం మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా పూర్వ సహాధ్యక్షులు సూర్యప్రకాష్, హేమాంబరధరరావు, జిల్లా హైకోపాధ్యాయ కన్వీనర్ మునయ్య, యూటీఎఫ్ మండల అధ్యక్షులు పురుషోత్తం, సీనియర్ నాయకులు ధర్మరాజురెడ్డి, జిల్లా కౌన్సిలర్ కానవనం శ్రీదేవి, సత్యనారాయణ, రవికుమార్, సీఆర్ఎంటీ సూపర్ పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్‌విండో ఛైర్మన్‌గా ప్రకాష్‌నాయుడు

కేవీబీ పురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఆరె పంచాయతీకి సంబంధించి గార్లపాటి ప్రకాష్‌నాయుడు రెండో ఛైర్మన్‌గా నియమి తులవడం జరిగింది. మండలానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయని కలిసి అభినందనలు తెలియజేశారు. ప్రకాష్‌నాయుడు ముఖ్యంగా రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షులు నరసింహయాదవ్, కార్యకర్తలు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతూ పూల బొకేలు అందించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు రామాంజుల నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీసెల్ అధ్యక్షులు గోపినాథ్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు, ఆదర్శ పాఠశాల ఛైర్మన్ అవసరం సురేష్‌రెడ్డి, లోక నాయుడు, వాసు, ఒల్లూరు సర్పంచ్ సురేష్ చౌదరి, వెంకటకృష్ణయ్యలు పాల్గొన్నారు.

## నీటి శుద్ధి యంత్రం వితరణ

విజయపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: విజయపురం మండలం శ్రీహరి పురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి దొమ్మరాజు సుమన్ నీటిశుద్ధి యంత్రం వితరణగా ప్రధానోపాధ్యాయులు వెంకమరాజుకు అందజేశారు. విద్యార్థులకు సురక్షిత మంచినీరు అందించాలని ఉద్దేశంతో నీటి శుద్ధి యంత్రం అందించామని దాత సుమన్ పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సూరలక్ష్మి గ్రామస్తులు సురేష్, నరేష్, జయరామరాజు, సుజాత పాల్గొన్నారు.

## స్వస్థనారి స్వశక్తి అభియాన్‌ను సద్వినియోగం



విజయపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: మహిళలు స్వస్థినారి స్వశక్తి కుటుంబ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోసలనగరం సింగిల్‌విండో ఛైర్మన్ మందాటి బాబుయాదవ్ పేర్కొన్నారు. మండలంలోని కోసలనగరం సచివాలయ కేంద్ర ఆవరణంలో శనివారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి వనజ, సీడీపీవో ఇందిర ప్రియ దర్శిని, సీహెచ్‌వో భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాళెంపాడును భయపెడుతున్న కిడ్నీ భూతం!

నాయుడుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: పాళెంపాడును కిడ్నీ భూతం రోజురోజుకు భయపెడుతుంది.ఆ గ్రామంలో సుమారు వంద కుటుంబాల ప్రజలు నివాసం ఉంటున్నారు. ఆ గ్రామం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నా, నేటికి అభివృద్ధికి నోచుకోలేదు. పాళెంపాడులో తాగునీరు, డ్రైనేజి కాలువలు, సిమెంటు రోడ్లు,వీధిలైట్లు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కలుషిత నీరు తాగడం వల్లన రోగాలు ప్రబలు తున్నాయని గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జ్వరం, వాంతులు, విరేచనాలు, కాళ్ళు, మోహం వ్యాపులు, వొళ్ళు నొప్పులు అధికంగా ఉండటంతో ప్రవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. పాళెంపాడులో కిడ్నీ వ్యాధితో సుమారు 30మంది అవస్థలు పడుతున్నారు. ఆ గ్రామానికి చెందిన సగిలాల వెంకటేశ్వర్లు (32)కిడ్నీ వ్యాధితో తిరుపతిలో డయాలసిస్ చేయించుకొంటూ గత వారంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ గ్రామంలో ఎవరికి జ్వరం, కాళ్ళు, ముఖం వాపులు లక్షణాలు కనపడితే వామ్మో కిడ్నీ భూతం అంటూ నెల్లూరు, తిరుపతి, చెన్నై పట్టణాలకు ప్రాణం గుప్పెట్లో పెట్టుకొని పరుగులు తీస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత వైద్యఆరోగ్యశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకొన్న తిరుపతి జిల్లా వైద్యఆరోగ్యశాఖ



అధికారి బాలకృష్ణనాయక్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం పాళెంపాడు గ్రామానికి చేరుకొని కిడ్నీ వ్యాధిగ్రస్తులతో మాట్లడారు. వారి ఆరోగ్య పరిస్థిని స్వయంగా అడిగి తెలుసుకొన్నారు.

# గూడూరు డివిజన్

## నేడు గూడూరులో జెండా మహోత్సవం

గూడూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: దేశంలో మైసూరు తర్వాత గూడూరు పట్టణంలో ఆంజనేయ స్వామి జెండా మహోత్సవం ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా జెండా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తు న్నారు. ఇప్పటికే మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణతో పెద్ద, పెద్ద ఆర్చిలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే అన్ని ప్రాంతాలలో జెండా ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పాఠశాలలు సెలవులు కావడంతో విద్యుత్ అలంకరణలు చూసేందుకు వస్తుండడంతో పండుగ వాతావరణం నెలకొంది. బంధువు, మిత్రులు రాకతో గూడూరులో సందడి నెలకొంది.

## మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



గూడూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోనీ సిని మహల్ వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటుందన్నారు. మన సమాజం కూడా బాగుంటుందనే ఉద్దేశ్యంతో మన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.లీలాకృష్ణ, అంగన్వాడీ సిడిపివో మెహబూబి, సూపర్వైజర్ శివజ్యోతి, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ఉచిత మెగా వైద్య శిబిరం



గూడూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: రెండో పట్టణంలోని నరసింగరావు పేటలో ఉన్న సిద్ధార్థ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. డాక్టర్ తలమంచి వినోద్ కుమార్రెడ్డి మాట్లా డుతూ తమ ఆసుపత్రిలో పలు విభాగాల్లో పనిచేసే వైద్యులతో కలిసి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి 400 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యామిని, డాక్టర్ దువ్వూరు లక్ష్మి సుధ, డాక్టర్ జనిత్రెడ్డి, డాక్టర్ స్వప్న గుంటుపల్లి, సిద్ధార్థ ఆసుపత్రి వ్యవస్థాపకులు తలమంచి సిద్దారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు జంక్ ఫుడ్ పెట్టకూడదు



బాలాయపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: మండలంలోని వెంగమాంబపురం ప్రాథమిక పాఠశాలలో జరిగిన పౌష్టికాహార మాసోత్సవాలలో సిడిపిఓ షంషాద్ బేగం, డాక్టర్ వెంకట రెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రక్తహీనత నివారణకు 3 నెల నుంచి 6 నెల వరకు క్రమం తప్పకుండా ఐరన్ టాబ్లెట్లు, ఆకుకూరలు, ఫలాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి పునాది అని సిడిపిఓ అన్నారు. పౌష్టికాహారాన్ని సిడిపిఓ షంషాద్ బేగం, బీజేపీ మహిళా నాయకురాలు రావి దేవిక చౌదరి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య అందజేశారు. ఈ పౌష్టికాహార మాసోత్సవాలల్లో ఆశ వర్కర్లు, గర్భవతులు, అంగన్వాడీ కార్యకర్తలు సౌభాగ్యం, సునీత, విజయ ఏ.ఎన్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి



బాలాయపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బాలాయపల్లిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు, డిప్యూటీ తహసిల్దార్ సందీప్ కుమార్ గోపి ఎస్సై కామినేని గోపీలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొక్కలు నాటినట్లు తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో బిజెపి నేతలు డి ప్రశాంతి, పాల కృష్ణమూర్తి, తుపాకుల శ్రీనివాసులు, డి.గురు ప్రసాద్, యోగేశ్వర నాయుడు, రావి దేవిక చౌదరి, ఎస్సై కామినేని గోపి, వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కథలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం



గూడూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: పట్టణానికి చెందిన టివిఎల్ ప్రసాద్ శ్రీదేవి భాగవతం కథలను రచించారు సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ ప్రచురణ బాధ్యతను స్వీకరించి పుస్తకాలను ముద్రింప చేశారు. సొసైటీలో శ్రీదేవి భాగవత కథలు పుస్తకాన్ని శ్రీ విజయ దుర్గ ఉపపీఠం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ విడుదల చేశారు. కోట సునీల్ కుమార్ మాట్లాడుతూ భాగవత కథలు అందరికీ అర్థమయ్యే రీతిలో సరళంగా మా గురువు టివిఎల్ ప్రసాద్ పుస్తకాన్ని రచించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గంగిశెట్టి శివకుమార్, డాక్టర్ రోహిణి, కంటి రామ్మోహన్ రావు, శ్రీధర్, మీరా రెడ్డి, మహిళా మండలి, మరియు ఇన్నర్ విల్ క్లబ్, సభ్యులు పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరునికి వైభవంగా గ్రామోత్సవం



వడమాలపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: పెరటాసి నెల మొదటి శనివారం కావడంతో భక్తులు అప్పలాయగుంటకు పోటెత్తారు. వేకువ జామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నాంకు 12 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించు కున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉభయదేవేరుల సమేతుడైన స్వామివారు తిరుచ్చి వాహనాన్ని అధిరోహించి మాడ వీధుల్లో విహరించగా భక్తులు దీపధూప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వేణుగోపాల్, ప్రధాన అర్చకులు సూర్యకుమార ఆచార్యులు, అర్చకులు టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈతకెళ్ళిన బాలుడు మృతి



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: నదికి నీళొస్తే ఎవరో ఒకరు బలి కావాల్సిందే. శనివారం సరదాగా స్నేహితులతో ఆటుడూ పాడుతూ వెళ్ళి బాలుడు నీట మునిగి మృత్యువు పాలయ్యాడు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్వర్ణముఖి నది పై బాగాన వర్షం కురువటంతో పాయగా నీరు వచ్చింది. ఇసుక అక్రమార్కుల పుణ్యమా అని స్వర్ణముఖి నది గుంతల మయమైంది. ఎక్కడ గుంతో ఎక్కడ చదునుగా ఉందో తెలియని స్థితి చోటు చేసుకుంది. పొరబాటున అడుగుపెడితే మునిగిపోవటమే జరుగుతుంది.శనివారం ముత్యాలమ్మగుడివీధికి చెందిన నలుగురు చిన్నారులు సరదాగా నదిలో ఈతకు వెళ్లారు. నదికి పాయగా నీరు రావటంతో ఈ చిన్నారుల్లో ఈత ఉత్సాహం చోటు చేసుకుంది. ఈతకు వెళ్ళిన వారిలో ఓటేరు కాలువ వీధిలో ఓ చికెన్ సెంటర్లో పని చేసే నజీర్ జాస్మిల్ ముద్దుల కుమారుడు హారూన్(9) ఈతకు దిగాడు ఆతను మునిగిపోతుండటం గమనించారు. ఆతనితో పాటు వెళ్ళిన వారు కూడా మునిగిపోతుండగా అక్కడున్న మున్సిపల్ ఉద్యోగి అరుణ్ కాపాడటానికి ప్రయత్ని ంచారు.అయితే నీటి ప్రవాహానికి ఓ బాలుడు గల్లంతు అయ్యాడు. వెళ్ళిన నలుగురిలో ఇద్దరిలో ఒకరు మృతి చెందగా మరొకరు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. ఇద్దరు తప్పించుకొని పారిపోయారు.ఈ సంఘటన ముత్యాలమ్మగుడివీధిలో విషాదాన్ని నింపింది. వారు నివాసముంటున్న పరిసరాలు శోక సముద్రంలో మునిగిపోయారు. బతుకు జీవనం కోసం హారూన్ తండ్రి నజీర్ కాయకష్టం చేస్తుండగా చిన్నారిని మున్సిపల్ పాఠశాలలో చదువుకుంటున్నారు. హారూన్ నాల్గవ తరగతి చదువుతున్నట్లు వివరించారు. నజీర్కు ఇద్దరు పిల్లలు. ఒక మగపిల్లాడు ఒక ఆడబిడ్డ ఉన్నట్లు మగపిల్లవాడు మృత్యువు పాలు కావటంతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## రాజమండ్రి తిరుపతి మధ్య అక్టోబర్ నుండి విమాన సర్వీసు

రేణిగుంట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : తిరుపతి (రేణిగుంట) రాజమండ్రి మధ్య అక్టోబర్ నెల నుండి అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ కొత్త విమాన సర్వీసును ప్రారంభిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. సాంస్కృతిక రాజధాని నగరమైన రాజమండ్రిని, ఆధ్యాత్మిక రాజధాని నగరమైన తిరుపతిని ఈ విమాన సర్వీసు అనుసంధానం చేయనుంది. ఏటీఆర్ 72 విమానం ఉదయం 9.25 నిమిషాలకు తిరుపతి నుండి బయలుదేరి రాజమండ్రి చేరుకుని, 10.15 నిమిషాలకు రాజమండ్రి నుండి తిరుపతికి బయలుదేరుతుంది. అక్టోబర్ రెండవ తేదీ నుండి విమాన సర్వీస్ ప్రతి మంగళవారం, గురువారం, శనివారాల్లో సేవలు అందిస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనెక్టివిటీ ఆంధ్ర ప్రదేశ్ ఆలోచనలకు అనుగుణంగా విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## పర్యావరణం పరిరక్షణ అవసరం



డక్కిలి,సెప్టెంబరు 20 ప్రభాతవార్త : ప్రజలు మనుగడ కోసం పర్యావరణాన్నీ పరిరక్షించుకోవాలని ఎంఈడీవో రవీంద్రబాబు తెలిపారు.మండలంలోని వెలికల్లు గ్రామం లో శనివారం సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం వద్ద మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణఆంధ్ర,స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్నీ ప్రతిష్ఠాత్మకంగా అములు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డక్కిలి మండలపరిషత్ ఉపాధ్యాక్షుడు గడ్డం చంద్రశేఖర్రెడ్డి,ఇన్చార్జి డిప్యూటి ఎంపీడీవో నరసింహులు, సర్పంచ్ వెంకటరమణ, సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్ను జయప్రదం చేయండి

డక్కిలి,సెప్టంబర్20 ప్రభాతవార్త : డక్కిలి మండలంలోని మోపూరు రోడ్డు సెంటరులో ఉన్న డాక్టరు బీఆర్ అంబెద్కర్ భవనం స్థలాన్నీ చెన్నైకు చెందిన వారుఆక్రమిస్తే వారిపై చర్యలు తీసుకోకుండా ఉన్నారని,ఈవ్యవహారంపై జిల్లా కలెక్టరుకు వివరించేందుకు సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్నీ చేపట్ట నున్నట్లు ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనరు గద్దల మునెయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోపూరు రోడ్డులో గతంలో రెవిన్యూశాఖ అధికారులు కొంత స్థలాన్నీ అంబెద్కర్ భవనంకు కేటాయించారని చెప్పారు. రెవిన్యూశాఖ అధికారులు భవనానికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురువుతుందని పలు దఫాలు ఫిర్యాదు చేసినా పట్టించుకొవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## కొక్కుపాడులో ఉచిత వైద్యశిబిరం



కోట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: కోట మండలం కొక్కుపాడు గ్రామంలో శనివారం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వస్థ్ నారీ, స్వశక్త్ అభియాన్ అనే సమగ్ర ఆరోగ్య ప్రచార్ మరియు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పలగాటి భాస్కర్రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోషకాహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేయడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పలగాటి జితేందర్రెడ్డి, వసంతకుమార్రెడ్డి, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చక్కెర, నూనె వాడకం తగ్గించాలి

కోట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: పిల్లల్లో స్థూలకాయం నివారణలో భాగంగా చక్కెర, నూనె వాడకాన్ని తగ్గించాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ మునికుమారి కోరారు. శనివారం కోటలోని అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు తీసుకోవాల్సిన పోషకాహారం, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సలు, మందుల వాడకం తదితర వాటిపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కోట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ మునికుమారి అన్నారు. శనివారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు ప్రాంగణంలో పిచ్చిమొక్కలను ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## వంజివాక ఉన్నత పాఠశాలకు బీరువా వితరణ

కోట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : మండలంలోని వంజివాక ఉన్నత పాఠశాలకు తిమ్మానాయుడుపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ పిఇటి టీచర్ దివంగత కె.వెంకటయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కిరణ్కుమార్, కుమార్తెలు కల్పన, కవితలు శనివారం బీరువాను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు నాగయ్య మాట్లాడుతూ దివంగత వెంకటయ్య ఇదే పాఠశాలలో పిఇటిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారని చెప్పారు.

## మత్స్య అలంకారంలో శ్రీ వేంకటేశ్వరుడు



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: శ్రీ మద్వేంకట రామ్మూర్తి దేవస్థానంలో పెరటాశి నెల మొదటి శనివారాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వరస్వామికి మత్స్య అలంకారాన్ని ప్రత్యేకంగా చేశారు. అలాగే పట్టణంలోని శ్రీ పాండురంగ దేవస్థానంలో స్వామివారికి గంధంతో ప్రత్యేక అలంకారం చేశారు. శ్రీ మద్వేంకట రామ్మూర్తి దేవస్థానంలో అర్చకులు దివికొండ అనంతకుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

## కోలా ఆనంద్ను సన్మానించిన ఎంసి చైర్మన్



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కోలా ఆనంద్ను శనివారం శ్రీకాళహస్తిలోని ఆయన నివాసం వద్ద సూళ్లూరుపేట ఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. భవిష్యత్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాము రాయల్, మునిరాజా, శంకర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## క్లాప్ మిత్రులకు సన్మానం



వాకాడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలోని శనివారం ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో పంచాయతీ శానిటేషన్ క్లాప్ మిత్రాలకు శాలువా కప్పి ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వాకాడు గ్రామంలోని పంచాయతీ క్లాప్ మిత్రాలు డ్రైనేజీ, పారిశుద్ధం, వీధుల్లో, రోడ్డులో వ్యర్థ పదార్థాలను శుభ్రం చేసి, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. పంచాయతీ క్లాప్ మిత్రులకు సర్పంచ్ బండి వెంకట రత్నమ్మ, టిడిపి నాయకులు రామలింగారెడ్డి, శాలువా కప్పి ఘన సత్కారం చేశారు. ఈ సత్కారంలో ఎంఈఓ ఆనంద్, ఎంఈఓ నసీం అలీ, పంచాయత్ రాజ్ ఏ ఈ కిరణ్, ఏపీవో విజయ పంచాయతీ కార్యదర్శి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## వాకాడులో పారిశుద్ధ్య పనులు

వాకాడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : వాకాడు గ్రామంలోని శనివారం గురుకుల పాఠశాల ఆవరణం, ఎస్సీ కాలనీ, ప్రభుత్వ కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో శ్రీనివాసులు పరివేక్షణలో శానిటేషన్ సిబ్బంది చేత పారిశుద్ధం పనులు చేపట్టారు. వాకాడు గురుకుల పాఠశాల వెలుపల భాగంలో చెత్త చెదారం పేర్కొని ఉన్న క్లాప్ మిత్రాల చేత పరిశుభ్రత చేయించారు. ఎస్సీ కాలనీ, అశోక పిల్లర్ సెంటర్ సమీపంలో వ్యర్థ పదార్థాలను శుభ్రం చేయించి, బ్లీసింగ్ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, శానిటేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గుడికి మైకు సెట్టు వితరణ

వాకాడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వాకాడులో శనివారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంకు శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మారంశెట్టి సాయి కళ్యాణ చక్రవర్తి, సురేఖ, జ్ఞాపిక,చార్వీలు 13 వేల రూపాయల విలువ చేసే మైకు సెట్టును సంస్థ ప్రతినిధులు హేమంత్ శర్మ, విక్రమ్ వర్ధన్ చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులు సులభాదేవి, అమలాంబా సమేత పరిపూర్ణానంద స్వామి, శకుంతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దీవి సమర్థ్, గురువులు వెంకట సుబ్బయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రైస్ కార్డులు అందరికీ అందాలి



వాకాడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్కార్డులు రేషన్ కారుదారులు అందరికీ అందాలని తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. శనివారం వాకాడు తహశీల్దార్ కార్యాలయంలోని డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రేస్ కార్డులు దారులకు కేటాయించబడిన అన్ని స్మార్ట్ రైస్ కార్డులు డీలర్లు, వీఆర్వోలు సమయంతో పర్యవేక్షించి లబ్ధిదారులకు అందించాలని తహశీల్దార్ సూచించారు. డిప్యూటీ తహసిల్దార్ రఫీ, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ డీలర్లు ఉన్నారు.

## స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్



పెళ్లకూరు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం శనివారం మండలంలోని చిల్లకూరు గ్రామంలో తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎద్దుల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెళ్లకూరు పిహెచ్సి డాక్టర్ జితేంద్ర మాట్లాడుతూ స్త్రీలకు క్యాన్సర్ సంబంధిత వ్యాధులను గురించి మరియు గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. కందమూడి శివకుమార్ సన్నారెడ్డి వేణురెడ్డి మరియు బిజెపి మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు పాల్గొన్నారు

## సపోషిత్ భారత్ స్వక్ష భారత్

దొరవారి సత్రం,సెప్టెంబర్ 20 ప్రభాత వార్త: దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాక అంగన్వాడి కేంద్రం నందు 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. పసిపిల్లలు, గర్భవతులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషణ పరమైనఆహార తీసుకోవడం మరియు పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని ఐసిడి ఎస్ సూపర్వైజర్ అంకమ్మవారికి సూచనలు సలహాలు ఇచ్చారు. జ్యోతి కిరణ్ మరియు సుభాషిని తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు పెంపకంతో కాలుష్యాన్ని నివారించవచ్చు : కమిషనర్

నాయుడుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : పట్టణంలో విధిగా మొక్కలు పెంచడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చునని నాయుడుపేట మున్సిపాల్టీ కమిషనర్ పజులుల్లా తెలియజేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటించారు. అనంతరం తుమ్మూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను శుభ్రం చేయించారు. మున్సిపాల్టి,మెప్మా,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 22 చలో కలెక్టరేట్



వెంకటగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: అంబేద్కర్ జ్ఞాన మందిర స్థలాన్ని కొందరు ఆక్రమించడంపై చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునయ్య తెలిపారు. పట్టణంలోనికార్యాలయంలో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్కిలి మండలం మోపూర్ క్రాస్ రోడ్డు సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన మందిర స్థలాన్ని తమిళనాడు రాష్ట్రాలకు చెందిన దురాక్రమణ దారులు గత సంవత్సరం కాలం నుండి ఆక్రమించుకొని ఉంటే ఈ విషయం మీద ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దక్కిలి మండల తహశీల్దార్కి అనేకసార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల దళిత, గిరిజన, సంఘాల కుల సంఘాల వామ పక్షి పార్టీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ఉద్యమం విజయవంతం



తిరుపతి రవాణా, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : మన ఓటును కాపాడుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం ప్రజలకు కాంగ్రెస్ నేతల పిలుపు దేశంలో ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు శనివారం తిరుపతి పాత నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజల నుంచి మద్దతు లభించింది. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఓటు హక్కును దోచుకుంటోందని మండిపడ్డారు. ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయడం హర్షణీయమన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు బాల గురవం బాబు మాట్లాడుతూ బిజెపి, ఈసీ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. బిజెపి అనుసరిస్తున్న ఓటు చోరీతో ప్రజల రాజ్యాంగ హక్కులు కాలరాయబడుతు న్నాయని విమర్శించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వాలకు ఏమాత్రం గౌరవం లేదని ఆరోపించారు. ఏఐసీసీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం పారదర్శకంగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కానీ మోడీ పాలనలో ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి, సుప్రజ పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర మోహన్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు కేజే నాయక్, ఎన్ ఎస్ యు ఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, బయిలు గోపి గౌడ్ పీసీసీ బీసీ సెల్ కార్యదర్శి తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి కళందర్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త లోకేశ్వర్ రెడ్డి, ఎస్సీ విభాగం నాయకులు నరేంద్రబాబు, తిరుపతి నగర కమిటీ ప్రధాన కార్యదర్శులు శివకుమార్, తలారి గోపి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె ధవన్ కళ్యాణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాబు, ఉపాధ్యక్షుడు శోభరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం మురళి, తుమ్మ దేవదానం, కేకేసి తిరుపతి నగర నాయకులు దాసరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22 నుంచి కాణిపాకంలో దసరా మహోత్సవాలు

కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబిగా సమేత మణికంఠేశ్వరాలయంలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు దసరా మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. ఈమేరకు 22న సరస్వతీ దేవి అలంకారం, 23న లక్ష్మీదేవి అలంకారం, 24న రాజరాజేశ్వరి దేవి అలంకారం, 25న కంభాదేవి అలంకారం, 26న శ్రీలలిత త్రిపుర సుందరీ దేవి అలంకారం, 27న గాయత్రిదేవి అలంకారం, 28న అన్నపూర్ణాదేవి అలంకారం, 29న కాత్యాయనిదేవి అలంకారం, 30న శ్రీబాల త్రిపుర సుందరీదేవి అలంకారం, అక్టోబర్ 1న దుర్గాదేవి అలంకారం 2న విజయదశమి మరియు మహిషాసుర మర్ధిని అలంకారం, శమిపూజ, గ్రామోత్సవం వుంటుందని వారు తెలిపారు.ప్రతిరోజూ అభిషేకములు, కుంకుమార్చన, రాత్రి గ్రామోత్సవం వుంటుందని పెంచల కిషోర్ తెలిపారు.

## స్వచ్ఛకుప్పం సాధనలో ప్రజలు భాగస్వామ్యం కావాలి



కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు పిలుపు మేరకు స్వచ్ఛకుప్పం సాధనలో ప్రజలు, యువత భాగస్వాములు కావాలని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొ న్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంను శనివారం కుప్పం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్లో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమన్నారు. స్వచ్ఛత లేకుంటే ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ ప్రతాప్కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యుడు రాజ్కుమార్, పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, రాజగోపాల్, సుబ్రమణ్యం, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ జగన్నాథరావు, డిఆర్వో సమీర్ బాషా, గిరిధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి విరాళం



తిరుపతి రవాణా, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానంకు డాక్టరు సుధారాణి రెండు లక్షలు విరాళమును ఆలయ చైర్మన్ వి. మహేష్ యాదవ్, కార్యనిర్వ హణాధికారి ఎ. జయ కుమార్లకు అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు యం.గుణ, జి భాగ్యవల్లి, బి సుబ్రహ్మణ్యం, రాజా రుద్ర కిషోర్, ఎ వరలక్ష్మి, పి విమల, టి చంద్రశేఖర్, యన్ శ్యామల, యు మధులత, లక్ష్మణరావులు పాల్గొన్నారు.